ఎర్రగులాబి

ఇంట్లోదిగిన తర్వాత అదే మొదటిసారి యింటివాళ్ళతో దెబ్బలాడడం! నాకు కోపం రానేరాదు. వచ్చిందంటే...అంతే! ఆ అమ్మాయి అలా అంటుంటే ఎలా ఊరుకునేది? ఏదో వంకబెట్టి అంటుందా అంటే అదీగాదు. ఎవరితోనో చెప్తున్నట్లుగా గట్టిగానే అంటుంది. పోనీ మగాడిని నేను కల్పించుకోవడం యెందుకని ఊరుకుందామనుకున్నా నన్నే పేరెట్టి మరీ అంటుంటే యింకా ఊరుకోనా?

పెద్ద విషయం కూడా కాదు! పువ్వుల్ని కోశానని అరగంట బట్టి దులిపేస్తోంది. వెధవ పువ్వులు ఎవడిక్కావాలి? అలా అంటుందని తెలిస్తే తియ్యకేపోదును.

ఉన్న అమూడు వాటాలకి ఒకటేదొడ్డి. ఆదొడ్లో కాస్త వాళ్ళవైపుగా ఉందని, మల్లెపుప్పమీద అధికారం అంతా వాళ్ళకే ఉండాలా? అటూ యిటూ ఉన్న వాటాల వాళ్ళెవరూ ఒక్క పువ్వు కోయడానికి వీల్లేదూ? నేను చెప్పడమేమిటి వాళ్ళే అంటేను! "రోజూ అమ్మాయి మల్లెపూలు పెటుకొని కాలేజీకి వెళ్ళడం అలవాటు. దానికి తెలిసిఉండగా మరెవరినీ ఆపువ్వుల జోలికి పోనీదు" ఇంటావిడమాటలబట్టే తెలుస్తుంది, ఎవరూ పువ్వులుమాత్రం కోయకండి అని.

"కోస్తే ఏమవుతుందేం?" అని ఎడంవై పువాటాలో కాలేజీ కుర్రాడిలా కోశాగనీక నా? ప్రొద్దుటే స్నానంచేసి దేవుడిమీద అక్షింతలు వేద్దాం అనుకుంటే మా ఆవిడ ఏచేత్తో పెట్టిందోగాని అవి కనుపించలేదు! సోమవారంపూట వట్టిచేతుల్తో దణ్ణం పెటడం ఎందుకని నాలుగు మల్లెపూవులు తెచ్చే ఉద్దేశంతో వెళ్ళి కోస్తుంటే ఆ అమ్మాయి నిక్కచ్చిగా అనేసింది! "మల్లెపూలు ఎవర్ని కొయ్యనివ్వడం లేదండి" అని.

అలా అన్నమాత్రాన కోసినపువ్వుల్ని వదిలిపెట్టి వచ్చేరకాన్ని కాదని యింకా ఆవిడకు తెలీదుగాబోలు! మస్తుగా కావలసినన్ని కోసుకుని మరీ వచ్చాను. ఆ అమ్మాయికి కళ్ళనీళ్లపర్యంతం అయి ఉంటుంది. ఉడికిపోయి అరగంటబట్టి ఒకటేతిట్టడం. బండబూతులు తిట్టకపోయినా ఎంతైనా కాలేజీపిల్ల కదూ! నీతులు చెప్పే ధోరణిలో సాగుతోంది.

ఇక ఎంతకని ఆగేదీ? అంతకి నా శ్రీమతి రెండు మూడుసార్లు తగులుకొంది. అయితే మాత్రం లాభం ఏమిటి? నేను కలుగజేసుకోక తప్పలేదు. గట్టిగానే అడిగాను! "మూడు వాటాలవారికీ ఒక్కటే దొడ్డయినప్పుడు అందరికీ ఆ చెట్టుమీద హక్కుం" దన్నాను.

"ఇంటివాళ్లం మేం ఉంటుండగా అద్దెకున్నవాళ్లకు దానిమీద అసలు హక్కులే" దంది, కోర్టులో బల్లగుద్ది చెప్తున్న లాయరులా గొంతుపెట్టి. ఎలా అయినా కాలేజీ పిల్ల!

శీలా వీర్రాజు

అందులోనూ లాయరు వాసనలు వంటబట్టే ఐ. సి. యల్. చదువుతోందాయె!

నాకు విసుగువచ్చి ఊరుకున్నాను. ఆ అమ్మాయి మాత్రం కాలేజీకి వెళ్ళే వరకూ ఆడిపోసుకుంటూనే వుంది. పోనీ అంతటితో సరిపెట్టాలా? సాయంకాలం కాలేజీనుండి వచ్చాకకూడా తిట్టడమే? ప్రొద్దున ఎలాగో అయిపోయింది. మళ్ళీ సాయంకాలం కూడానా?

సాయంకాలం కాలేజీనుండి రావడంతోటే మళ్ళీ ఎందుకు ఇంత రభసచేస్తోందో అంతా తెలిసిపోయింది! ఎడంవాటాలో కాలేజీ కుర్రాడు ప్రొద్దుట జరిగినదంతా ఎవరో మిత్రుడి చెవిలో వేశాడట. అంతా కూడబలుక్కొని 'మల్లేలమ్మ' అని ఆ అమ్మాయికి నిక్ నేమ్ ఇచ్చారట! నాజూగ్గా, పొట్టిగా ఉన్న 'శశి'కి బదులు మోటుగా, పొడుగ్గా వున్న 'మల్లేలమ్మ' అంటుంటే ఆ అమ్మాయికి కోపం తాళప్రమాణంలో రెచ్చిపోయింది. అయినా వాళ్లను ఏమీ అనలేక సగంలోనే ఇంటికి లేచివచ్చి నామీద ఇలా వటిచింది.

ఇక ఆ యింట్లో ఒక్కక్షణం వుండాలనిపించలేదు. నా శ్రీమతి నా వాదాన్నే బలపరచింది. వరుసగా రెండు రోజులు ఊరల్లా అద్దెకు ఇల్లేమయినా దొరుకుతుందేమోనని తెగతిరిగాను. మరోవిధంగా నా మనస్సు బాధపడుతూనే వుంది. అంత మంచి యిల్లు అన్ని సౌకర్యాలు ఉన్నది, అంత తక్కువ అద్దెలో దొరికినదాన్ని సులభంగా విడిచిపెట్టగలమా? అయినా తప్పనిసరి. ఒకసారి యిలా ఎవరైనా వెళ్ళిపోతేగాని ఆ అమ్మాయికి బుద్ధి వచ్చేటు లేదు.

నేను ఇల్లుగురించి తిరుగుతున్నానన్న సంగతి ఇంటావిడ ఎప్పుడు విందోగాని, సాయంకాలం కార్యాలయంనుండి రావడంతోటే, ఇంటావిడ అంతసేపూ శ్రీమతితోటి జరిపిన సంభాషణాసారాంశాన్ని నాకుకూడా వప్పగించింది. "చూడు నాయనా! నువ్వేదో కోపంవచ్చి వెళ్ళిపోదామనుకుంటున్నావు. నీకు తెలీదుగనుకా? మాపిల్ల బుద్ధే అంత. ఏమీ అనుకోకు. ఏదో ఆకతాయతనంగా అంది." ఇంటావిడ మాత్రం మంచిదే. అయితేనేం? అమ్మాయిది మాత్రం అంతా కోతిబుద్ధి!

ఆమె అంత ప్రాధేయపడుతూ అడుగుతూ ఉంటే ససేమిరా అంటే ఏమి బావుంటుంది? మరి అమ్మాయి...ఏదో లేకుర్రతనంగదా అని ఉండక తప్పలేదు. నేను మాత్రం ఆ యిల్లెలా విడిచిపెడతాను? దొడ్లో కుళ్లాయి. ఇంటికి కరంటు, మేడమీది వాటాకి చెరోగది ఇన్నీ ఉండి కార్యాలయానికి అంత దగ్గర్లో మరో యిల్లు కావాలంటే దొరుకుతుందా? ఏదో వ్యవహారజ్ఞానంలేని పిల్ల. దీనికి ఇంతిగా బాధపడాలా?' అనుకున్నాను.

మా శ్రీమతి చెప్పేవరకూ యీ విషయం ఎందుకు జ్ఞాపకం రాలేదో నాకు ఆశ్చర్యంగా ఉంది! భేషయిన సలహా యిచ్చింది! రామస్వామి దగ్గర కెళ్ళి రేపీపాటికి మొక్క తేనూ? మరో నాలుగునెలల్లో యింత చెట్టల్లా అంత చెట్టైపోదూ? ఇక పూయడం మొదలు పెట్టిందా సంవత్సరం తరబడి పూలే! పెట్టుకొనేవాళ్లు ఉండాలి గాని పువ్వులకేం లోటు!

సాయంకాలం యింటికొస్తూ చేత్తో మొక్క గూడా పట్టుకొచ్చాను. వెధవది చేతిలోకి వచ్చేసరికి దుంప తెగింది. తేవ బ్బులు కూడా ఉండదు. అయినా వాడికా

ఇప్పుడు మెక్లీన్సు

యింతకు ముందుకంటె పళ్లను తెల్లగా శుభ్రపరుచును

గొప్పవార్త! మీ పళ్లు ఇంతకుమునుపు కన్న శుభ్రముగాను, తెల్లగాను చేయుటకు మెక్లీన్సులో క్రొత్తపదార్థము చేర్చబడినది. అంతే ఇంకా ఆరోగ్యవంతముగ కూడ చేయబడ్డది. మెక్లీన్సువాడి మీ పళ్లు ఎంత తెల్లబడ్డవో చూచుకొనుడు.

మెక్లీన్సుతో తెలుపుచేయబడిన పళ్లు

చాలా ఆరోగ్యవంతమైనవి - దంతక్షయము నుండి సురక్షితము

మీపళ్లను మెక్లీన్సుతో తోముకొండి. మొదట చల్లగాను, ఆనందదాయకమైన సువాసన మీరుచవిచూచెదరు తరువాత మీ పళ్లు ఎంత తెల్లగానున్నవో చూడండి. దీనివల్ల మీ పళ్లు పూర్తిగా శుభ్రపడినవన్న సంగతి తెలుపుడి అవుతుంది.

మీ పళ్లు మీద ఏర్పడు జారుపొరలో "లైపాయిడ్స్" అను పదార్థము ఉంటుంది. ఈ 'లైపాయిడ్స్' ఎప్పటికప్పుడు తీసివేయక పోయిన, దీనిలోని ఆమ్లములు పళ్ల మీద ఉండే ఎనామిల్‌ను తినివేసి క్షీణదశ మొదలుపెట్టించును. "లైపాయిడ్స్‌ను" తప్పక కరిగించివేయాలి, మెక్లీన్సులో ఉండే ప్రత్యేక "లైపాయిడ్-సాల్వెంటు" 'లైపాయిడ్స్'ను బహుసున్నితముగాను... మరతితముగాను ... శీఘ్రముగాను తొలగించును. అదే పళ్లక్షీణతను అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది.

మెక్లీన్సు పెరాక్సైడు టూత్‌పేస్టునే ప్రతి దినము ఉదయము, రాత్రివాడి శుభ్రమైన ఆరోగ్యవంతమైన తెల్లని పళ్లను కలిగి యుండండి.

మెక్లీన్సు పళ్లను అతిశుభ్రముగా పరిశుభ్రపరుచును.

MTY 43 TEL

ఎర్రగులాబి

పట్టుదల యెందుకో? మల్లె అంటు యివ్వమంటే గులాబీమొక్క విడిగా ఉందని తీసి యిచ్చాడు. ఊరికే వస్తే వద్దనడం ఎందుకు? ఏదో ఒకటి వెంటబెట్టుకు చక్కా వచ్చాను.

వస్తున్నప్పుడే అనుకున్నాను ఆ అమ్మాయి చూడాలని. శ్రీమతి, నేనూ గొయ్యి తీసి, మొక్క పాతిపెట్టి నీళ్లు పోసే వరకూ పడ్డ శ్రమంతా మేడమీదనుండి చూసి మూతి మూడు వంకర్లు త్రిప్పుతూ లోపలికి పోయింది.

నేను మొక్క వేస్తే మొలవకపోవడం అంటూ ఉండదు. మూడు నెలల్లో నా అంత యెత్తు పెరిగింది. అసలు ఈ సంగతి ఎందుకు జ్ఞాపకం వచ్చిందంటే ఓ రోజు శ్రీమతి నా దగ్గరకు వచ్చి "మాకారా రెండు నెలలకే నా అంత ఎత్తు పెరిగిపోయిందండోయ్!" అంది. అప్పటినుండీ నా అంత యెత్తు ఎప్పటికి పెరుగుతుందోనని రోజూ కొలవడం మొదలుపెట్టాను. సరిగ్గా లెక్కకట్టేటప్పటికి మొక్క నాటిన మూడు నెలలకి నా యెత్తులోకి వచ్చింది. అందుచేతే యింత ఖచ్చితంగా నా యెత్తు-అంటే ఐదడుగుల ఎనిమిది అంగుళాలు ఎదిగిందని చెప్పగలుగుతున్నాను.

రోజూ సాయంకాల అయ్యేటప్పటికి కచ్చబిగించి నీళ్లోయడం నావంతు. మొగ తొడిగిందో లేదో, యింకా ఎంతకాలానికి తొడుగుతుందో ఊహించి లెక్కలు కట్టడం శ్రీమతి వంతు. చిన్న పిల్లవాడంటూ ఎవడూ లేడు గాని, ఉంటే మొక్కను సగానికివిరిచేయడం వాడి వంతులోకి వెళ్ళేది.

ఏమిటో, ఈమధ్య నాకళ్ళకు సులోచనాలు తగిలించాల్సిన అవసరం వస్తూన్నట్లుంది! లేకపోతే నాకు కనిపించని మొగ్గ శ్రీమతికే ఎలా కనిపించింది? శ్రీమతి నా దగ్గరకు పరుగెత్తుకొస్తుంటే కొంప లెక్కడన్నా అంటుకున్నాయోఏమోననుకున్నా. శ్రీమతిని ఇంకాస్సేపు పరుగెట్టిద్దామని తలుపు వెనకాలే నుంచున్నాను. సరాసరి వీధిలోకి పోయిన శ్రీమతి మళ్ళీ వెనక్కు పరిగెత్తుకొచ్చి "ఏమండోయ్! యిమ్మల్నే! మొక్క మొగ్గతొడిగిందండి," అంది.

శ్రీమతి చేత్తో పంచదార జిలేబీ చేసినా ఏడిసినట్టే ఉంటుంది గాని ఆమాటల్లో రసగుల్లా రుచి అంతా ఉంది. డర్బీ స్వీపు పందెంలో ఎనిమిదో నెంబరు గుర్రంలా పరుగెత్తికెళ్ళి చెట్టంతా వెతికాను. ఈ సారి నిజంగా సులోచనాలు కావలసివచ్చాయి. ఎంతకీ కనిపించందే! 'బాగా మోసంచేశావే'

(56-వ పేజీ చూడండి)

ఎర్రగులాబి

(10-వ పేజీ తరువాయి)

అని శ్రీమతికే చూపించదమన్నాను.

శ్రీమతి ఆకొమ్మా ఈకొమ్మా వత్తిగించి చివరి పలవ కొమ్మను ముందుకు వంచి "కనిపించిందా?" అంది. "ఏదీ ఎక్కడా" అన్నాను, ఏమీ కనుపించక పోవడంతో. "అదేనండీ! అదిగో ఆయెత్తుగా మొదటికల్లా గున్నాయి చూశారూ, పసుపుపచ్చ రంగులో. అవే మొగ్గలు. బాగా పెరిగాక ఎర్రగా వస్తాయి! యింతకూ కనిపించాయా?" అంది నావేపుతిరిగి. ఒకటో క్లాసు కుర్రాడికి ఓనమాలు దిద్దిస్తూ ఒకసారిరాకపోతే రెండోసారి మరింత విపులంచేస్తూ చెప్పేటప్పుడు పెట్టే పోజులో "హమ్మయ్యా" అనుకుని శ్రీమతి కళ్ళల్లోకి చూశాను, ఎక్కడన్నా గ్రద్దపోలికలున్నాయేమోనని, లేకపోతే యింకా వారంరోజులగ్గాని మొగ్గలు గావు కదా అవి అప్పుడే యెలాకనుపించాయి?

ఈ వారంరోజులూ నిద్రపోకుండా, యింటిదగ్గర ఉండే సమయంలో అధిక భాగం ఆ చెట్టు దగ్గరే ఉండేవాళ్ళం. మొగ్గ రేపటికే విడుస్తుంది. ఎందుకు? రాత్రికేవిడుస్తుంది. అసలు రాత్రి నిద్రపోయే వేళకే రేకులు ఒక్కొక్కటే విడుస్తుంటాయి. ఒక రాత్రివేళకి అన్నీ విడుస్తాయి!

అన్నట్టు, ఆ ఒక్క గులాబీనిఏం చెయ్యడం? శ్రీమతి ఎలాగూ తలలో పెట్టుకొందామని చూస్తూ ఉంటుంది. వీల్లేదు. ఓంప్రథమంగా పూసినపువ్వు ఒక ఆడదాని తల్లోకెక్కడమా? ముందు దేవుడి కివ్వొయ్యాలి. మూడున్నరకు లేస్తేగాని లాభంలేదు. అయినా వెధవది మత్తు యెక్కువ. లేవగలనో లేనో? పోనీ యీ అలవాటయినా యీ నాటిది గనుకా? చిన్నప్పుడు చదువుకొనే రోజుల్లోనుండీ వస్తూనేఉంది. పరీక్షల్లోనైనా పెందరాళే లేచిన పాపాన పోలేదు గదా! అలారంపెట్టే...ఎక్కడిది? నిన్ననేగా యిబ్రహీం వాచి హాస్పిటలులోకి వెళ్ళింది. పోనీ గడియారం లేకపోతేనేం? ఎదురింటి సుదర్శనంగారి కోడిపుంజు సరిగ్గా నాలుగింటికే అరుస్తుంది. అబ్బ అరుపు వినిపిస్తుందో లేదో? కాస్త ఆకలిగాఉంటే... అసలే ఆయన పిసినిగొట్టు. కోడికి తిండి కూడా సరిగ్గా పెట్టేరకం కాదు. అయినా అవన్నీ తనకెందుకు?

ఈ ఒక్కరాత్రికి కోడినితెచ్చి మంచానికి కడితే! అమ్మోయ్! ఈ సంగతి ఎవరికైనా తెలిసే కులం ఉంటుందా?...ఆ! వీథి అరుగుమీద ఈ రాత్రికి నిద్రపోతే కోడికూత గట్టిగా వినిపించి తెల్లారకట్టే తెలివి వచ్చేస్తుంది. కాని శీతకాలపు చలి రోజులు. మంచుగడ్డలాంటి చలిలో... అరుగుమీద...ఒక్కడినే నిద్రపోవడమే! మేఘం దట్టంగా అలముకొంది. వర్షం జల్లు ప్రారంభిస్తే తడిసి ముద్దయిపోనూ?... ఏమయితేనేం! ఈ ఒక్కరాత్రి యెలాగో గడిపేస్తే సరి. రాత్రికి భోజనం చెయ్యకుండాఉంటే కాస్త వేగిరంగా తెలివివస్తుందంటారు. కాని ఎలా? భోజనం మానివేద్దామా అంటే ఈ జీవి ఊరుకోవద్దూ? అందులో ఈ వేళ వేపుడుకూర! కాస్త జిహ్వకి పసందుగా ఉంటుంది కూడాను! మరైతే యేం చెయ్యడానికీ తోచదేంఖర్మ! ఆరు నూరైనా నూరు ఆరైనా ఈ వేళ వీథిలోనే నిద్రపోవాలి. మీద వర్షంజల్లు పడుతూఉంటే, మంచులాంటి చలి కొరుకుతూ ఉంటే తెలివైనా వేగంగా వస్తుంది.

ఎలా అయితేనేం ఆరోజు సినిమాకి సెకండ్ షో ఫ్రీపాస్ లభించినా వెళ్ళకుండా—తీరా వెళ్ళితే తెల్లారుఝామునే తెలివిరాదని, వర్షంలో తడిసి గడ్డకట్టి ప్రొద్దున్నే సుదర్శనంగారి పెంపుడుకోడి ధర్మమా అని నాలుగింటికే లేచి సగం మాత్రమే తెరుచుకున్న కళ్ళతో దొడ్లోకి వెళ్ళిచూస్తె గులాబీమొక్క మొదలకంటా పెకలించేసి ఉంది. దాంతో కళ్ళు పూర్తిగా విచ్చుకున్నాయి.

ఆత్రుతగా శ్రీమతి దగ్గరకు పరుగెత్తుకొచ్చాను. ఇంకా శ్రీమతి నిద్రలో "కొయ్యడానికి వీల్లేదు" అంటోంది. మా మూర్తిగాడి మర్ఫీ రేడియో స్టాయిలో. శ్రీమతిని నిద్ర నుండి లేపేసరికి తాతలు దిగొచ్చారు.

"ఎందుకూ" అంది లేస్తూనే. దొడ్లోకి తీసుకెళ్ళి మొక్క చూపించి "ఈ పనంతా కాలేజిపిల్లే చేసి ఉంటుం" దన్నాను. శ్రీమతి మరికాస్త దగ్గరకు వెళ్ళి "అడుగోనండోయీ! ఇది మరింకెవరి పని గాదు. అదే చేసింది!" అంటూ ఎదుటి కన్నంలోకి చూపించింది. అమాంతంగా ప్రక్కనున్న బండరాయి దానిమీద ఎత్తివేదామనిపించింది. నా ప్రయత్నం ముందే పసిగట్టిన పందికొక్కు ముందే జారుకుంది.

అయినా అదేం చేసింది? మా శ్రీమతినే అనాలి. అసలు విషయం ఆతర్వాత చెప్పింది. లేకపోతే ఉల్లిపొట్టువేస్తే గులాబీ అంటు బాగా ఎదుగుతుందని యెవరో చెప్తే ఉల్లిపాయల్నే మొక్కచుట్టూ పాతిందట! అది పసిగట్టిన పందికొక్కు వేళ్ళతో సహా మొక్కను దొలిచేసింది.

బాగా తెలాకేక తిరిగి మొక్క పాతుతూంటే కిటికీలోంచి కాలేజిపిల్ల కిలకిలా నవ్వుతూంటే నిజంగా ఏడుపే వచ్చింది.

★

అఖిలాంధ్ర బాలల పరిషత్తు

(7 వ పేజీ తరువాయి)

సాంస్కృతిక ప్రతినిధివర్గాలను విదేశ పర్యటనలకుపంపిస్తున్నట్లే, బాలప్రతినిధి వర్గాలను కూడా పంపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆరో తీర్మానం. జాతీయ విస్తరణ అభివృద్ధి మండలులద్వారా కిసాన్ సంఘాలను, మహిళాసంఘాలను ప్రోత్సహిస్తున్నట్లే, గ్రామాల్లో బాలసంఘాలను కూడా స్థాపించి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏడవ తీర్మానం. జన్మదినోత్సవ సందర్భంలో ప్రధానమంత్రికి శుభాభినందనలు తెలుపుతూ ఎనిమిదో తీర్మానం.

ఉత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కొన్ని సంఘాలు, పిల్లలు.

1. చిత్తూరు, శ్రీ మహాత్మాగాంధీ బాలసంఘం. వరూధిని (గేయ నాటిక), కోయనృత్యం ప్రదర్శించారు. పాల్గొన్నవారు గీతాపద్మిని, రాజేశ్వరి, వత్సల, కస్తూరి, ప్రభావతి, భాస్కరి.

2. రాజమండ్రి:—'శాంతిదూత' నాటిక ప్రదర్శించిన వై. యజ్ఞనారాయణ శర్మ, జె. రామమోహన్, వి. రాఘవరావు వి. ప్రభాకరరావు.

3. ఓతాడ, శ్రీరామలింగేశ్వర బాలసంఘం. ప్రదర్శనలు: శివపూజ, చిట్టిపొట్టి, సర్పనృత్యం. పాల్గొన్నవారు టి. వసుంధర, టి. ప్రభావతి, ఝూన్సీ లక్ష్మీబాయి, బి. సుబ్బలక్ష్మి; (పేబాక్) బి. సత్యవతి.

4. ఏలూరు, బాలభారతి: విశ్వామిత్ర – మేనక (నృత్యనాటిక), సినిమాపిచ్చి (నృత్య నాటిక) త్రిలింగ కేశం మనదేనోయీ (నృత్యం). ప్రదర్శనల్లో పాల్గొన్నవారు: కె. ప్రసూన, జె. వాణి, పి. చెల్లాయి, పి. సీత, జె. ఉషారాణి.

5. గుడివాడ, బాలానందసంఘం; పాల్గొన్నవారు: కె. రాధాకృష్ణ, ఎ. శ్రీలక్ష్మి, టి. లక్ష్మీరాజ్యం, పి. శ్రీమతి, ఎమ్. పద్మజ, ఎస్. గోపాలకృష్ణ, సి. హెచ్. మురళి, ఎమ్. రాజేశ్వరరావు, పుంజరీకాక్షరావు, గోవర్ధన్ చంద్, ఎ. రంగశాయి, డి. విద్యాధరరావు.

6. మలకపేట (హైదరాబాదు) అంధ బాల పాఠశాల విద్యార్థులు – బుర్రకథ ప్రదర్శనం.

7. గుంటూరు, వికలాంగుల శరణాలయం: బుర్రకథ ప్రదర్శనం.

8. గుంటూరు, సంక్షేమ విస్తరణ కార్యకర్తలు: సంఘ సంక్షేమగీతాలు.

9. చంద్రగిరి, వివేకానంద బాలసంఘం సభ్యులు.

★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street. Madras-1. Editor S. Sambhu Prasad